క్లుప్తంగా

ముదివేడు ఎస్‌ఐ బాధ్యతల స్వీకరణ

కురబలకోట : ముదివేడు పోలీస్ స్టేషన్ ఎస్‌ఐగా మల్లికార్జున రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసే మహిళా ఎస్‌ఐ ముబీన్ తాజ్ ఎన్నికల బదిలీలలో భాగంగా రాయచోటి అర్బన్‌కు బదిలీ అయ్యారు. రాయచోటిలో పనిచేస్తున్న ఎస్‌ఐ మల్లికార్జున్ రెడ్డిని ఇక్కడికి బదిలీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. చట్టపరమైన ఏ సమస్య ఉన్నా నేరుగా సంప్రదించవచ్చన్నారు. నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

బి.కొత్తకోట : నగర పంచాయతీలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు పాగొండ ఖలీల్ తెలిపారు. శెట్టిపల్లె నుంచి కార్యక్రమం ప్రారంభించి నగర పంచాయతీ పరిధిలోని అన్ని పల్లెల్లో పర్యటిస్తారని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

దారి ఆక్రమణను తొలగించండి

కలకడ : దారి ఆక్రమణను తొలగించి సమస్య పరిష్కరించాలని తహసీల్దార్ ప్రదీప్ కు గ్రామస్తులు బుధవారం వినతిపత్రం అందజేశారు. మండలంలోని ఎర్రకోటపల్లె యల్లంకివారిపల్లె హరిజనవాడకు చెందిన వ్యక్తులు గత 40 సంవత్సరాలుగా సంక్రాంతికి పశువుల మందను చిట్లాకుప్పకు ఏర్పాటు చేసే స్థలం గ్రామ సమీపంలోని సర్వేనెంబర్ 500-1ఎ లోకి దారి లేకుండా చేసినట్లు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమి అయినా, ప్రజా అవసర నిమిత్తం దారి చూపాలని కోరారు. స్పందించిన తహసీల్దార్ ప్రదీప్ సర్వే చేయించి ఆక్రమణ దారులపై చర్యలు తీసుకుంటామని, రిజిస్టర్ భూమి అయితే మాత్రం మరో ప్రదేశం చూపిస్తామని హామీ ఇచ్చారు.

క్రికెట్ టోర్నమెంట్‌లో 32 జట్లు

వాల్మీకిపురం : మండలంలోని గండబోయనపల్లిలో ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో 32 జట్లు పాల్గొన్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకుడు శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి బ్యాటింగ్‌కు దిగిన మేకలవారిపల్లి జట్టు 10 ఓవర్లకు 68 పరుగులు చేయగా, జర్రావారిపల్లి జట్టు 10 ఓవర్లకు 66 పరుగులు తీసి పరాజయంపాలైందన్నారు. ఈ టోర్నమెంటులో ప్రతిభ చూపిన వారికి మొదటి బహుమతి రూ.25వేలు, రెండవ బహుమతి రూ.15వేలు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో క్రిష్టాంజనేయులు, శ్రావణ్, అక్బర్, ఉదయ్, రెడ్డి, మహ్మద్, సద్దాం, అమాన్, మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

నేడు సామాజిక తనిఖీ బహిరంగ సభ

పీలేరు : మండలంలో 2022-23 సంవత్సరాలో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై గురువారం సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ డాక్టర్ మురళీమోహన్‌రెడ్డి తెలిపారు. స్థానిక సీఎల్ఆర్‌సీ భవనం వద్ద గురువారం ఉదయం 10 గంటల నుంచి జరిగే సామాజిక తనిఖీ బహిరంగ సభకు ప్రజాప్రతినిధులు, రైతులు, కూలీలు హాజరు కావాలని కోరారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి రూ. 5 లక్షలు


బోరు డ్రిల్లింగ్ చేస్తున్న దృశ్యం

కేవీపల్లె : మండలంలోని గోరంట్లపల్లె పంచాయతీ కంభిరెడ్డిగారిపల్లెలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ప్రత్యేక చొరవతో రూ. 5 లక్షలు మంజూరైంది. బుధవారం బోరు డ్రిల్లింగ్ ప్రారంభించారు. బోరుకు మోటారు తోపాటు గ్రామానికి పైపులైను ఏర్పాటు చేయనున్నారు. బుధవారం బోరు డ్రిల్లింగ్ చేయడంతో గ్రామస్తులు ఎంపీ, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటిపట్టాలు పంపిణీ

రామసముద్రం : మండలంలో పలువురు లబ్ధిదారులకు ఇంటి పట్టాలను బుధవారం ఎమ్మెల్యే నవాజ్‌బాషా చేతులు మీదుగా పంపిణీ చేశారు. ప్రతి పేదవాటి సొంత ఇంటి కలను సాకారం చేయాలని ప్రభుత్వం నిశ్చయించి ఇళ్లు మంజూరు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కుసుమ కుమారి, జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొండూరు కృష్ణారెడ్డి, వైస్‌ఎంపీపీ వెంకటమణారెడ్డి, గంగాధర్‌నాయుడు, మార్కెట్ యార్డు చైర్మన్ తట్టి శ్రీనివాసులు, మండల కన్వీనర్ నందకిషోర్‌రెడ్డి, మాజీ కన్వీనర్ భాస్కర్‌గౌడు, నాయకులు, కార్యకర్తలు, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

10 మంది జూదరుల అరెస్ట్

ములకలచెరువు : కోడిపందెం నిర్వహిస్తున్న శిబిరంపై దాడులు నిర్వహించి 10 మంది జూదరులను అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ గాయత్రి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలిలా..మండలంలోని కాలువ పల్లి సమీపంలో కోడిపందెం నిర్వహిస్తున్నట్లు ముందస్తు సమాచారంతో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించామన్నారు. దాడుల్లో జూదరుల నుంచి రెండు కోళ్లు, రూ.13100 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

క్రీడాస్ఫూర్తిని చాటేందుకే ఆడుదాం ఆంధ్ర

మదనపల్లె : గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని చాటేందుకు ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం నిర్వహిస్తోందని ఎంపీడీఓ భానుప్రసాద్ అన్నారు. బుధవారం పట్టణంలోని జెడ్పీహైస్కూల్‌లో ఆడుదాం ఆంధ్రా మండలస్థాయి క్రీడాపోటీలను ప్రారంభించారు. మండల స్పెషల్ ఆఫీసర్, డీపీఓ ధనలక్ష్మి పర్యవేక్షణలో తొలిరోజు పురుషుల విభాగంలో క్రికెట్ పోటీలను నిర్వహించారు. అంకిశెట్టిపల్లె వర్సెస్ వలసపల్లె, కొండామర్రిపల్లె వర్సెస్ బొమ్మనచెరువు, పెంచుపాడు వర్సెస్ పొన్నూటిపాళెం జట్ల మధ్య మ్యాచ్‌లు నిర్వహించారు. మొదటిమ్యాచ్‌లో వలసపల్లె, రెండోమ్యాచ్‌లో కొండామర్రిపల్లె, మూడోమ్యాచ్‌లో పొన్నూటిపాళెం జట్లు విజయం సాధించి విజేతలుగా నిలిచాయి. కార్యక్రమంలో పీడీలు దేవకి, శివశంకర్, పీఈటీ కమలేష్, గౌస్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

జోరుగా.. హుషారుగా

వాల్మీకిపురం : విద్య, క్రీడల్లో విద్యార్థులు రాణించాలని, అలాగే క్రీడలతోనే మంచి ఆరోగ్యం సాధ్యపడుతుందని సర్పంచ్ గంగులమ్మ అన్నారు. బుధవారం స్థానిక పివిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన


మదనపల్లె : క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచిన వలసపల్లె జట్టుతో ఎంపీడీఓ భానుప్రసాద్ తదితరులు

క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్ తదితర పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారు నియోజకవర్గ స్థాయి పోటీలో పాల్గొంటాని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేశవ రెడ్డి, నీళ్లభాస్కర్, శివారెడ్డి, మస్తాన్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మండలం స్థాయి పోటీలు ప్రారంభం

పీలేరు రూరల్ : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఆడుదాం ఆంధ్ర మండలం స్థాయి పోటీలు బుధవారం సీఐ మోహన్‌రెడ్డి, ఎంపీడీవో డాక్టర్ మురళీమోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండల స్తాయి పోటీలు నాలుగు రోజుల పాటు జరుగుతాయని తెలిపారు. ఖోఖో, కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, బాల్‌బ్యాడ్మింటన్ పోటీలలు మొదటి 42 ఆటలు జరిగినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో లోకేశ్వర్‌రెడ్డి, హెచ్‌ఎం నటరాజ, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్ర

కురబలకోట : ఆడుదాం ఆంధ్ర పోటీలు బుధవారం మండల స్థాయిలో నిర్వహించారు. మట్లివారిపల్లె గ్రామ టీమ్ కబడ్డీలో మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలచింది. అలాగే వాలీబాల్ పోటీల్లో అంగళ్లు టీమ్ విజేతగా నిలచినట్లు ఎంపీడీఓ దిలీప్‌కుమార్ తెలిపారు. వీరు నియోజక వర్గ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని ఎంపీపీ బి. దస్తగిరి తెలిపారు.

కలికిరిలో..

కలికిరి : కలికిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం ఉదయం ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. క్రీడా పోటీలను ప్రారంభించిన మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు ప్రతిభను చాటుకోవడానికి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రాతో చక్కటి అవకాశం కల్పించిందని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రీడలలో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్ కుమార్ రెడ్డి, ఎంపీడీఓ గంగయ్య, జేసీఎస్ కన్వీనర్ రెడ్డెప్ప, పీడీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.


వాల్మీకిపురం : క్రీడలకు హాజరైన క్రీడాకారులు


పీలేరు రూరల్ : క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న సీఐ మోహన్‌రెడ్డి


కురబలకోట : ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు


కలికిరి : క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ తిమ్మారెడ్డి

ప్రజల చెంతకే ప్రభుత్వ పాలన

సచివాలయాలు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే


తిరుమలరెడ్డిపల్లెలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

రామసముద్రం : ప్రజలచెంతకే ప్రభుత్వ పాలన ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి సచివాలయలు, ఆర్‌బికెలు, హెల్త్ క్లీనిక్‌లు నిర్మించి సేవలు అందించడం జరుగుతోందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. బుధవారం మండలంలోని పలు పంచాయతీల్లో సచివాలయాలు, ఆర్‌బికెలు, హెల్త్ క్లీనిక్‌లు, బిఎంసీల నూతన భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామాల్లో ఘనంగా స్వాగతం పలికారు. దీంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే నవాజ్‌బాషా మాట్లాడుతూ గాంధి కలలు కన్న స్వరాజ్యాన్ని గ్రామ స్థాయికి తెచ్చి ప్రజలకు అన్ని సౌకర్యాలు ఇంటి వద్దకే చేరే విధంగా తెచ్చిన ఏకైక నాయకుడు వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. రూ. కోట్లు ఖర్చు చేసి అనేక మంది నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించడం దేశ చరిత్రలో గొప్ప విషయమన్నారు.

ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ :

చెంబకూరు ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్ నూరుల్లా లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు వైద్యసేవలు అందించాల్సిన సిబ్బంది గైర్హాజరుకావడంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

గుర్రంకొండ : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో ఒకటవ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించారు. అర్హులైన తమకు జగనన్న ఇళ్లు మంజూరు చేయాలని పలువురు మహిళలు ఎమ్మెల్యేను కోరారు. ఇప్పటికే కొంతమంది అర్హులైన జాబితా ఆన్‌లైన్ వచ్చిందని తొందరలోనే ఇళ్లపట్టాలు పంపిణీ చేస్తామని అన్నారు. ఇందిరమ్మ కాలనీలో మురుగు నీటి కాలువలు నిర్మించాలని మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. చాలా ఏళ్ల డ్రైనేజి వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు ఇళ్ల మధ్యలో వెళుతోందని మహిళలు తెలిపారు. హిందువుల స్మశాన వాటికకు దారి సమస్య నెలకొందని వెంటనే దారి సమస్య తీర్చాలని కాలనీ వాసులు కోరారు. లేఅవుట్‌లో స్మశానికి దారి ఉందని వెంటనే సమస్య పరిష్కరిస్తామని తహసీల్దార్ ఖాజాబీ పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రవినాయక్, జెడ్పీటీసీ సమ్రీన్ ముక్తియార్, మండల ఆర్బీకే చైర్మన్ జయచంద్రారెడ్డి, నక్కా చంద్రశేఖర్, నాగేంద్ర, వైస్ ఎంపీపీ కరుణాకర్, మండల ప్రత్యేక ఆహ్వానితులు కందుల గుణశేఖర్, అప్పల్ల, ఎల్వీ రమణ, మాజీ ఎంపీపీ జమీర్, రెడ్డెమ్మకొండ చైర్మన్ నరసింహారెడ్డి, సభ్యులు నక్కా మధు, సర్పంచ్‌లు రౌనఖ్‌బాషా, గోపాల్‌నాయుడు, ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

సంక్రాంతి సంబరాలు

కురబలకోట : మండలంలోని అంగళ్లు దగ్గరున్న విశ్వం సీబీఎస్సీ స్కూల్‌లో బుధవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. రంగుల ముగ్గులు, గొబ్బెమ్మ పాటలు, ఎగిరే గాలి పటాలతో విద్యార్థులు అలరించారు. ముఖ్యంగా హరిదాసు వేషధారణ ఆకట్టుకుంది. విద్యార్థులంతా ఉల్లాసంగా పాల్గొన్నారు

తిరుపతికి వెళ్లి పింఛను అందజేత


తిరుపతి స్విమ్స్ ఆస్పత్రిలో బీబీజాన్‌కు పెన్షన్ అందిస్తున్న వలంటీర్ ఖాదర్‌బాషా

మదనపల్లె : పట్టణంలోని 13వవార్డు మోతీనగర్‌కు చెందిన వలంటీర్ ఖాదర్‌బాషాను స్థానికులు శభాష్ అంటూ ప్రశంసిస్తున్నారు. అనారోగ్యం బారిన పడి తిరుపతి స్విమ్స్ ఎమర్జెన్సీ విభాగంలో చికిత్సలు పొందుతున్న మోతీనగర్‌కు చెందిన బీబీజాన్ ఈనెల పెన్షన్ డబ్బులు తీసుకోలేకపోయింది. నూతన సంవత్సర కానుకగా జనవరి నుంచి రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ మొత్తాన్ని రూ.3,000 పెంచడం జరిగింది. బీబీజాన్ ఇంటిలో లేకపోవడాన్ని గమనించి విచారిస్తే ఆమె అనారోగ్యంతో తిరుపతి స్విమ్స్‌లో చికిత్స పొందుతోందని చుట్టుపక్కల వారు చెప్పారు. వలంటీర్ 120 కిలోమీటర్ల దూరంలోని తిరుపతికి తన సొంతఖర్చులతో వెళ్లి బీబీజాన్‌కు పింఛన్ అందజేశాడు. లబ్ధిదారురాలు సంతోషంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిండునూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించింది.

ఈవీఎంలపై అవగాహన

కురబలకోట : రానున్న ఎన్నికల్లో ఎల్రక్టానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం) ద్వారా ఎలా ఓటు వేయాలో మండల అధికారులు గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నారు. బుధవారం ఎర్రబల్లె పంచాయతీలో అవగాహన నిర్వహించారు. ఓటర్ల నమూనా, ఓటింగ్ యంత్రంపై కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్,వీవీ ప్యాట్‌లు పని చేసే విధానంపై ఓటర్లకు అవగాహన కల్పించారు. సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సెక్టోరియల్ అధికారి ద్వారకనాద్ కోరారు. మాక్ పోలింగ్ నిర్వహించి ఏ గుర్తుకు ఎంత మంది ఓట్లు వేశారు..పోలయిన ఓట్లు ప్రత్యక్షంగా చూపించారు. ప్రతి ఓటరు ఈవీఎంపై అవగాహన కల్గి ఉండాలని కోరారు

పీవీ మిథున్‌రెడ్డి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

కేవీపల్లె : సంక్రాంతి సంబరాలు పురస్కరించుకుని మండలంలోని నూతనకాల్వలో పీవీ మిథున్‌రెడ్డి క్రికెట్ టోర్నమెంట్‌ను వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. సాహిత్‌రెడ్డి సౌజన్యంతో బుధవారం ప్రారంభించారు. ఈ నెల 15వ తేదీ వరకు జరిగే ఈ టోర్నమెంట్‌లో మొత్తం 14 టీములు పోటీ పడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. టోర్నమెంట్ విజేతకు రూ. 20 వేలు, రన్నర్‌కు రూ. 10 వేలు నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నాగేశ్వర, అస్లామ్, అర్జున్, మొహమ్మద్, కిషోర్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.


క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న నిర్వాహకులు

వైభవంగా సప్పలమ్మ విగ్రహ ప్రతిష్ట


సప్పలమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్‌కుమార్‌రెడ్డి తదితరులు

మదనపల్లె : మండలంలోని సీటీఎం క్రాస్‌రోడ్‌లో నూతనంగా నిర్మించిన సప్పలమ్మ ఆలయంలో బుధవారం విగ్రహ ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మూడు రోజుల పాటు ఆగమశాస్త్ర వేదపండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి గణపతి, వాస్తు, చండీ హోమం, కలశప్రతిష్ట, అమ్మవారికి కృష్ణపణస్నానం తదితర కార్యక్రమాలు జరిగాయి. వైఎస్సార్ సీపీ సర్పంచ్ బండపల్లిఈశ్వరమ్మ, అక్కులప్ప, వెంకటరమణల ఆధ్వర్యంలో ఆలయనిర్మాణం 29 రోజుల్లో పూర్తి చేసి విగ్రహ ప్రతిష్ట జరుపుకోవడంపై గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. మూడురోజులు జరిగిన ఆలయ ప్రారంభోత్సవం, అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో సీటీఎం క్రాస్‌రోడ్ కొత్తపేట, ఇందిరమ్మ కాలనీ, పాకాలమంద, సోమలగడ్డ గ్రామాల ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. విగ్రహ ప్రతిష్ట సందర్భంగా అమ్మవారిని మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్‌కుమార్‌రెడ్డి దర్శించుకుని, ఆలయంలో ప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాలకు న్యాయం

ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

పెద్దతిప్పసముద్రం : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తోనే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతోందని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి అన్నారు. గడప, గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన మండలంలోని నవాబుకోట, తుమ్మరకుంట పంచాయతీల్లో పర్యటించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో జగనన్న చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర రాష్ట్ర చరిత్రలో ఒక మైలు రాయిగా నిలిచిపోయిందన్నారు. సంకల్ప యాత్రలో ప్రజల కష్టాలను కళ్లారా చూసిన జగనన్న ముఖ్యమంత్రి అయ్యాకా సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఒక్కరినీ ఆదుకున్నారన్నారు. జగనన్న మళ్ళీ సీఎం అయితేనే కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు కొనసాగుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు జగనన్న చేపట్టిన సంకల్ప యాత్ర నేడు రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాలు అభ్యున్నతి సాధించేందుకు దోహద పడిందన్నారు. అప్పట్లో జగనన్న చేపట్టిన ఈ పాదయాత్ర రాష్ట్ర భవిష్యత్తును మార్చడమే గాక పక్క రాష్ట్రాల పాలకులు సైతం నివ్వెర పోయేలా ఆయన ఆచరణకు అనుగుణంగా నడచుకునేందుకు పాలకులు ముందడుగు వేస్తున్నారని పేర్కొన్నారు. ఎంపీపీ మహమూద్, వైస్ ఎంపీపీ పట్టెరిక శోభా, శంకర్, జెడ్పీటీసీ శివన్న, మండలాధ్యక్షుడు గణపతిరెడ్డి, సచివాలయ కన్వీనర్ డ్రిప్ రమణ, ప్రత్యేక ఆహ్వానితులు సుబ్బారాం, స్థానిక సర్పంచ్‌లు అనసూయమ్మ, లోకేష్, ఎంపీటీసీ రవి, నాయకులు సుబ్రమణ్యంరెడ్డి, మంజునాథ్‌రెడ్డి, సీవీ రమణ, గిరీస్వామి, మురళీ క్రిష్ణ, బాబురెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మునిరెడ్డి, ప్రదీప్, శీనా, పాపిరెడ్డి పాల్గొన్నారు.


తుమ్మరకుంట పంచాయతీలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుద్దాం

మదనపల్లె : బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్.బీఆర్.అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుద్దామని ఎంపీడీఓ భానుప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని పొన్నూటిపాళ్యం, పెంచుపాడు, దుబ్బిగానిపల్లె, వైఎస్సార్ కాలనీ, వెంకప్పకోట, కోళ్లబైలు, ఈశ్వరమ్మకాలనీ, కోటవారిపల్లె, చీకలబైలు సచివాలయాల్లో సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో భాగంగా సామాజిక న్యాయ మహాశిల్పం ఫ్లెక్సీ బ్యానర్‌పై సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఆయా పంచాయతీల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామస్తులు సచివాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ భానుప్రసాద్ మాట్లాడుతూ. ఈనెల 19న విజయవాడలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్. అంబేడ్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ, స్మృతివనం ప్రారంభోత్సవం ఉందన్నారు. ఈ నేపథ్యంలో జనవరి 9 నుంచి 18వ తేదీ వరకు సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో భాగంగా అంబేడ్కర్ బాటలో నడుస్తామని అంగీకరిస్తూ సంతకాల సేకరణతో పాటు విజయవాడలో ముఖ్యమంత్రి సమక్షంలో జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రతి సచివాలయం నుంచి ఐదుమందిని ఎంపిక చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచులు సిద్ధలదీపా, వేమారెడ్డి, లక్ష్మీదేవి,బుడ్డయ్య, సాలమ్మ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచులు సిద్ధలదీపా, లక్ష్మీదేవి తదితరులు

ఐక్యమత్యంతోనే వైఎస్సార్‌సీపీ విజయం

జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ నరసింహారెడ్డి

కలకడ : ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే దక్కుతుంది. గ్రామీస్థాయి నుంచి వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని అన్నమయ్య, తిరుపతి జిల్లాల జేసీఎస్ కో ఆర్డినేటర్‌లు రావులనరసింహారెడ్డి, వెంకటనారాయణరెడ్డి అన్నారు. బుధవారం కలకడ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మండల స్థాయి వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమన్వయ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. టీడీపీ వాళ్లు చేసేది ఏమీ లేక వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, అభిమానులును ఆకట్టుకోవడానికి, విభేదాలు సృష్టించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పివి మిథున్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కార్యకర్తలకు అండగా ఉంటూ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. చిన్న చిన్న విభేదాలు మరచి ఐక్యతతో ముందుకు సాగాలన్నారు. పార్టీ అభివృద్ధికి, ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిని, ఎంపీగా పివిమిథున్‌రెడ్డిని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకునే బాధ్యత అందరం తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు వెంకట్రమణరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ మోహన్‌రాజ్, కోఆప్షన్‌సభ్యులు ఇనాయతుల్లా, ప్రత్యేక ఆహ్వానితులు జీవి కిషోర్, కుమార్‌నాయుడు, సర్పంచ్ రామచంద్ర, షావత్‌అల్లీఖాన్, మండల కార్యదర్శి కుమార్‌రెడ్డి, గోవర్ధన్, అంజన్‌కుమార్, సుల్తానీ బాష, రెడ్డెప్పనాయుడు,శ్రీనివాసులురెడ్డి, మధుసూదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ జిల్లా కో ఆర్డినేటర్ నరసింహారెడ్డి

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

గుర్రంకొండ : గుర్రంకొండ పట్టణంలో గురువారం గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు జెడ్పీటీసీ సమ్రీన్ ముక్తియార్ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్థానిక ఇందిరమ్మ కాలనీనుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమానికి పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేస్తారని ఆయన పేర్కొన్నారు.

ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి


మాట్లాడుతున్న జెడ్పీటీసీ గజ్జెల శృతి

కేవీపల్లె : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు కూలీలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ గజ్జెల శృతి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో పీడీ మద్దిలేటి అధ్యక్షతన ఉపాధి సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో కూలీలకు, రైతులకు అనువైన పనులు ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. ఉపాధిలో పండ్ల తోటల పెంపకంపై ఆసక్తి చూపాలని కోరారు. అనంతరం గ్రామాల వారీగా సామాజిక తనిఖీ సిబ్బంది నివేదికలు చదివి వినిపించారు. పీడీ మాట్లాడుతూ 2022-23 సంవత్సరానికి సంబంధించి మండలంలో రూ. 4.16 కోట్లు కూలీలు, రూ. 1.74 లక్షలు మెటీరియల్స్‌కు చెల్లించినట్లు తెలిపారు. మొత్తం రూ. 5.90 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. సామాజిక తనిఖీలో గుర్తించిన అంశాలను పరిగణలోకి తీసుకుని రూ. 1,43,623 రికవరీకి ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరమ్మ, జిల్లా విజిలెన్స్ అధికారి ప్రకాష్, ఏపీడీ నంద కుమార్‌రెడ్డి, ఎంపీడీవో ఉపేంద్రరెడ్డి, ఏపీవో నాగరాజ, ఎస్ఆర్‌పీ చంద్రశేఖర్, మండల కోఆప్షన్ సభ్యుడు సైఫుల్లా, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

భూగర్భ జలాలను రక్షించుకోవడం బాధ్యత

కలికిరి : భూగర్భ జలాలను రక్షించుకోవడం అందరి బాధ్యత అని సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు రీజినల్ డైరెక్టర్ జి.క్రిష్ణమూర్తి అన్నారు. కలికిరి సీఎల్ఆర్‌సీ కార్యాలయంలక్లస్టర్ పరిధిలోని ఉపాధి హామీ ఏపీఓలు, టిఏలు, ఎఫ్ఏలకు సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు రాష్ట్ర యూనిట్ కార్యాలయం వారి ఆధ్వర్యంలో బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కరువు ప్రాంతమైన జిల్లాలో నీటి ఎద్దడి నెలకొన్నందున జలశక్తి అభియాన్ జిల్లాగా చేర్చడం జరిగింది. ఈ మేరకు భూగర్భ జలాల నిర్వహణ, అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించాలన్న సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వాటర్ బోర్డు రాష్ట్ర కార్యాలయ ఇన్‌చార్జ్ రవికుమార్ గుమ్మా, సైంటిస్టులు వీఆర్ రాణి, మౌనిక, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఓబులేషు, డ్వామా పీడీ మద్దిలేటి, ఏపీడీ నందకుమార్‌రెడ్డి, ఏపీఓలు, జేఈలు, టీఏలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రీజినల్ డైరెక్టర్ జి.క్రిష్ణమూర్తి